నాలుగున్నరేళ్లలో 4 దశాబ్దాల అభివృద్ధి

పుంగనూరు: నాలుగు దశాబ్దాలుగా జరగని అభివృద్ధిని నాలుగున్నరేళ్లలో చేసి, ఓట్లు అడుతున్నామని దీనిని ప్రజలందరూ గుర్తించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం విజ్ఞప్తి చేశారు. మంగళవారం చంద్రమౌళి మార్కెట్‌లో సచివాలయంలో మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కమిషనర్ నరసింహప్రసాద్‌తో కలసి డిజిటల్ బోర్డును, పట్టణ కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయం సేకరించారు. నాగభూషణం మాట్లాడుతూ, పుంగనూరు సమీపంలో 1,536 మందికి టిడ్కో గృహాలు కేటాయించామన్నారు. అలాగే అర్హులైన పేదలను గుర్తించి సుమారు 4వేల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసి, జగనన్న కాలనీలను పట్టణాలుగా అభివృద్ధి చేసిన ఘనత మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి దక్కిందన్నారు. పార్టీలకతీతంగా అర్హత కలిగిన కుటుంబాలకు నవరత్నాల పథకాల ఫలాలను అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలని కోరారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, పార్టీ పట్టణ అధ్యక్షుడు జయరాం, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేంద్ర, లలిత, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బోడేవారిపల్లెలో..

పుంగనూరు: మండలంలోని బోడేవారిపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి మంగళవారం సాయంత్రం నిర్వహించారు. బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కొత్తపల్లె చెంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమరనాథరెడ్డితో కలసి డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో పార్టీ జెండా ఎగురవేసి ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు జయరామిరెడ్డి, జయనారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏ.కొత్తకోటలో..

చౌడేపల్లె: మండలంలోని ఏ.కొత్తకోట సచివాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ రుక్మిణమ్మ, సర్పంచ్ రిజ్వానా తదితరులు పథకాల లబ్ధి వివరాల బోర్డును ప్రారంభించారు. అలాగే పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.



సోమల: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, పార్టీ నాయకులు

వైస్ ఎంపీపీలు నరసింహులు యాదవ్, సుధాకర్ రెడ్డి, అగస్తీశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ రామ నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ చిన్నా, నేతలు సినిమా రాజారెడ్డి, రెడ్డెప్ప పాల్గొన్నారు.

పెద్ద ఉప్పరపల్లెలో..

సోమల: మండలంలోని పెద్ద ఉప్పరపల్లె సచివాలయ పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వైస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గంగాధరం, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం ఈ గ్రామ పంచాయతీలో ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.71.56 కోట్లు ఖర్చు చేసిందని, గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంతగా చేయలేదని స్పష్టం చేశారు. అనంతరం డిజిటల్ బోర్డు, కరపత్రాలు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ ఈశ్వరయ్య, సర్పంచ్ భారతి, ఎంపీటీసీ సభ్యురాలు రజియా, వైస్ ఎంపీపీ ప్రభాకర, ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వర రావు, పార్టీ జిల్లా కార్యదర్శి శీలం భాస్కర్, మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, మాజీ ఎంపీటీసీ జిలాని, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గణపతి, మాజీ సర్పంచ్ బషీర్, మండల మైనారిటీ అధ్యక్షుడు మస్తాన్ వలీ,సచివాలయ కన్వీనర్లు, సోషల్ మీడియా నియోజకవర్గ కో-కన్వీనర్ షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

బూరగమందలో..

సదుం: మండలంలోని బూరగమందలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎంపీపీ ఎల్లప్ప నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సర్పంచులు వెంకటరమణ, జగన్నాథం, ఎంపీటీసీ సభ్యుడు మల్లికార్జున, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివారెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, వెంకటరెడ్డి, రెడ్డెప్పరెడ్డి పాల్గొన్నారు.

కావేటిగారిపల్లెలో ఇంటింటా ప్రచారం

పులిచెర్ల (కల్లూరు): మండలంలోని కావేటిగారిపల్లె సచివాలయ పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి నిర్వహించారు. ఎంపీపీతోపాటు జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్, పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. ఆయా కుటుంబాలు పొందిన పథకాల లబ్ధిని తెలియజేశారు. మరోసారి వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని కోరారు. జేసీఎస్ కన్వీనర్ ముర్వత్ బాషా, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, రాఘవరెడ్డి, గోవిందరెడ్డి, కేశవరెడ్డి, రఘునాథరెడ్డి, ఆనంద తదితరులు పాల్గొన్నారు.



పలమనేరు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

వైఎస్సార్ సీపీ పరిపాలన చూసి ఆశీర్వదించండి

పలమనేరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ సుపరిపాలన చూసి ప్రజలు రానున్న ఎన్నికల్లో మరోసారి పార్టీని ఆశీర్వదించాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ విజ్ఞప్తి చేశారు. అలాగే, నాటి తెలుగుదేశం పార్టీ, ప్రస్తుతం జగనన్న పాలనకు ఉన్న తేడాను గ్రహించాలని కోరారు. పలమనేరు మున్సిపాలిటీలోని గంటావూరు సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ సచివాలయ పరిధిలో సంక్షేమ కార్యక్రమాలకు రూ.5 కోట్లు వ్యయం చేశామన్నారు. నాటి టీడీపీలో ప్రభుత్వ పథకాల కోసం జనం నాయకులు, జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగేవారన్నారు. జగనన్న పాలనలో ఇళ్ల ముంగిటకే పథకాల ఫలాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, పట్టణ మాజీ కన్వీనర్ మండీ సుధా, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



గంగవరం : బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

కీలపట్లలో..

గంగవరం: మండలంలోని కీలపట్ల సచివాలయం వద్ద మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత పార్టీ జెండాను నాయకులు ఎగురవేశారు. అనంతరం సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాల లబ్ధి, గ్రామాల అభివృద్ధి వివరాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించి మాట్లాడారు. ఈ ఒక్క సచివాలయ పరిధిలోనే అమ్మఒడి పథకం కింద రూ.2.70 కోట్లు, విద్యాదీవెన కింద రూ.1.03 కోట్లు, రైతుభరోసా కింద రూ.3.72 కోట్లు, వైఎస్సార్ ఆసరా రూ.3.08 కోట్లు, పింఛన్ కానుక ద్వారా రూ.8.34 కోట్లు, చేయూత రూపేణా రూ.1.55 కోట్లు, హౌసింగ్ ద్వారా రూ.1.72 కోట్లు.. ఇలా అన్ని పథకాలకు కలిపి మొత్తం రూ.32.19 కోట్లు ప్రభుత్వం నుంచి అందించినట్టు వివరించారు. నాన్ డీబీటీ ద్వారా రూ.7.39 కోట్ల నిధులను అభివృద్ధి కోసం వ్యయం చేసిందన్నారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, రఘునాథరెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గిరిరాజారెడ్డి, ఎంపీటీసీ గంగులమ్మ, సచివాలయాల మండల కన్వీనర్ వినోద్‌రెడ్డి, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ చంద్రబాబు, ఉప సర్పంచ్ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ నవరత్న ఫలాలు

కుప్పం/కుప్పం రూరల్ : అర్హులందరికీ నవరత్న పథకాల ఫలాలను అందజేసిన జగనన్న సంక్షేమ పాలనను అదరించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కోరారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని స్థానిక 7, 8 వార్డుల్లో, చీలేపల్లెలో కౌన్సిలర్లు నాగరాజు, గణపతి ఆధ్వర్యంలో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి కుటుంబానికి చేసిన మేలును కొలబద్ధగా తీసుకుని జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని, ఎమ్మెల్సీ భరత్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. కుప్పం ఎమ్మెల్యేగా భరత్‌ను గెలిపిస్తే కుప్పంను మరింతగా అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తారని చెప్పారు. 7,8 వార్డుల సచివాలయ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.22.74 కోట్లను ప్రభుత్వం వ్యయం చేసిందన్నారు.

22వ వార్డులో..

22 వార్డులో వార్డుబాట కార్యక్రమాన్ని సుధీర్ కొనసాగించారు.పైబాట, హెచ్‌పీ రోడ్డు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. హెచ్‌పీ రోడ్డులోని ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు విపరీతంగా పెరగడంతో పాముల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు మహిళలు నివేదించడంతో ఆయన స్పందించారు. పిచ్చిమొక్కలు తొలగించడానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రంగయ్య, మోహన్, అరవింద్, విజయ్, సర్దార్, వెంకటరామయ్య, లతమ్మ తదితరులు పాల్గొన్నారు.



కుప్పం : చీలేపల్లెలో..



పుంగనూరు : కరపత్ర ప్రచారం చేస్తున్న నాగభూషణం, అలీమ్‌బాషా, అమ్ము



పుంగనూరు : బోడేవారిపల్లెలో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి తదితరులు



సదుం: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



చౌడేపల్లె: ఏ.కొత్తకోటలో ప్రగతి సమాచార బోర్డును ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, నేతలు



పులిచెర్ల : కావేటిగారిపల్లెలో బుక్‌లెట్లతో ప్రచారం చేస్తున్న ఎంపీపీ తదితరులు

రోడ్డు భద్రత పాటించని వారిపై కొరడా



ఆటోను సీజ్ చేస్తున్న ఎంవీఐ సుప్రియ

పుంగనూరు: నిబంధనలు, రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించకుండా ఇష్టారాజ్యంగా తిరుగుతున్న ద్విచక్రవాహనాలు, ఆటోలపై ఎంవీఐ సుప్రియ కొరడా ఝుళిపించారు. ఆటోలను, ద్విచక్రవాహనాలను సీజ్ చేసి, పలువురికి జరిమానా విధించారు. మంగళవారం ఆమె రహదారుల వాహనాల తనిఖీ చేశారు. ఆటోలలో స్కూల్ పిల్లలను పరిమితికి మించి తీసుకెళ్తుండటం ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు స్కూల్ ఆటోలను సీజ్ చేశారు. అలాగే మైనర్లు ద్విచక్రవాహనాలను నడపడంతో 8 బైక్‌లను సీజ్ చేసి, కేసులు నమోదు చేశారు. మరి కొన్ని వాహనాలకు జరిమానా విధించారు. ఎంవీఐ విలేకరులతో మాట్లాడుతూ, మైనర్లు బైక్‌లు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని, మైనర్లు ఇలా పట్టుబడితే వారి తల్లిదండ్రులపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రహదారులపై వెళ్లే వాహనాలకు పర్మిట్లు, ఇన్సూరెన్స్, ఎఫ్‌సీ, ట్యాక్స్‌లు, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. ఇక, పాఠశాలలకు ఆర్టీసీ బస్సుల సేవలను వినియోగించుకోవాలని ఆటోలో పరిమితికి మించి వెళితే ప్రమాదాల బారిన పడతారని హితవు పలికారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

రామకుప్పం: జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో కుప్పం పీఈఎస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో స్థానిక శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయ ఆవరణలో బుధవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది. కంటి ఆపరేషన్ అవసరమైన వారు ఆధార్ కార్డు జెరాక్స్, ఫోన్ నంబర్‌తో రావాలని, వివరాలకు ఆస్పత్రి పీఆర్‌ఓ వెంకటేశు 99592 86104 నంబర్‌ను సంప్రదించాలని తెలియజేసింది.

ప్రభుత్వ పథకాలపై అవగాహన



పథకాలపై అవగాహన కల్పిస్తున్న నాగభూషణం

గుడుపల్లె: మండలంలోని నల్లగాంపల్లెలో మంగళవారం 'వికసిత్ భారత్' కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై రైతు భరోసా కేంద్రంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ నాగభూషణం అవగాహన కల్పించారు. ప్రభుత్వ రాయితీలు ఇస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతులు సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన రైతులు, ప్రజలు ఆయా ఆర్‌బీకేలు, సచివాలయాలలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకుని లబ్ధి పొందాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి చంద్రప్ప, నాయకులు మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

గొరివిమాకులపల్లెలో 'ఎమ్మెల్సీ పల్లెనిద్ర'

రామకుప్పం: వైఎస్సార్ సీపీని ప్రజలు ఆదరించాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ కోరారు. మండలంలోని గొరివిమాకులపల్లె పంచాయతీలో మంగళవారం పల్లెనిద్ర కార్యక్రమం ఆయన నిర్వహించారు. గ్రామ సచివాలయంలో ప్రజలతో మాట్లాడారు. తమ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లోనూ ఆశీర్వదించాలని కోరారు. ప్రజలు నివేదించిన సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రమణ్యం, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, పార్టీ కో-కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచ్ వాణి, ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బమ్మ, సింగిల్‌విండో చైర్మన్ వేణప్ప గౌడు, నేతలు వి.అశోక్, ఎస్.అశోక్ పాల్గొన్నారు.




గ్రామ సచివాలయంలో ఎమ్మెల్సీ భరత్

8న అంగన్‌వాడీ వర్కర్ల సమ్మె

పలమనేరు: సమస్యల సాధన కోసం డిసెంబర్ 8 నుంచి నిర్వహించ తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు గంగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం సమ్మె పోస్టర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆందోళనకు పూనుకుంటున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు గిరిధర్ గుప్త, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.


బడుగుల ఆశాజ్యోతి పూలే



పలమనేరు : నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

పలమనేరు: కులం పేరిట అణచివేతకు గురవుతున్న వారి అభ్యున్నతికి పోరాటాలు చేసిన సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావ్ పూలే అని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ్ కీర్తించారు. పట్టణంలో మంగళవారం పూలే 133వ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఎమ్మెల్యే మాట్లాడారు. దేశంలో కులవివక్షకు వ్యతిరేకంగా బడుగుల పక్షాన నిలిచిన మహానుభావుడు పూలేనన్నారు. మహిళలు చదువుకుంటేనే సమాజం బాగుపడుతుందని ఆయన ముందుచూపుతో వ్యవహరించారన్నారు. యువత ఆయన మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. ఇదే కార్యక్రమాన్ని నియోజకవర్గ బీసీ సంఘ కార్యాలయంలో బీసీ ఫ్రంట్, బీసీ ఉద్యోగుల సంఘాలు నిర్వహించాయి. ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, వైస్ చైర్మన్లు చాన్నా కమాల్, రవి, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, కౌన్సిలర్లు, బీసీ సంఘ నాయకులు పూలే గోవిందస్వామి, బీసీ ఉద్యోగ సంఘ నాయకులు లక్ష్మీపతి, పలువురు మండలాల నాయకులు పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): బీసీల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి కల్లూరులో పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ గోటూరి మురళీమోహన్‌రెడ్డి, జిల్లా వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి రాయల్ మోహన్, స్వచ్ఛాంధ్ర డైరెక్టర్ ఎస్ఎస్ రెడ్డి ప్రకాష్, జిల్లా పాలఏకిరి చైర్మన్ కొండా మురళి, విజయకుమార్, మునీశ్వర, గురుస్వామి, ఆనంద, నిరంజన్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వంశీ, సైదుల్లా, శ్రీధర్ పాల్గొన్నారు.



పలమనేరు : బీసీ సంఘ కార్యాలయంలో..

రొంపిచెర్ల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట పూలే చిత్రపటం ఉంచి ఘన నివాళులు అర్పించారు. మూఢాచారాలపై తిరుగుబాటు చేసి సాంఘిక అసమానతలు రూపుమాపేందుకు పాటు పడ్డారని ఆయన సేవలను స్మరించారు. ఆయన ఆశయాల సాధనకు నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు నారాయణస్వామి, సురేషా, ధనంజయ, రఘునాథ్, సైపుల్లాఖాన్, ఎం.వెంకటేష, ముని కృష్ణమాచారి, మీనాక్షి, వేణుగోపాలాచారి, చంద్రశేఖర్ ఆచారి, రాజన్న బావాజి, ఛాను, హఫీజ్, నయాం, అరబ్‌జాన్, అంజాద్, ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.


పెద్దపంజాణి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ ఎన్.రెడ్డెప్ప, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాగారెడ్డి తదితరులు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కుల వివక్ష నిర్మూలన కోసం పోరాడిన మొట్టమొదటి సంస్కర్త పూలే అని స్మరించారు. ఎంపీడీఓ అబ్దుల్ రహీం, ఏఓ భాస్కర్, మండల కో-ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, ఈఓపీఆర్‌ఆర్డీ శారదాదేవి, ఎంఆర్సీ సుధాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు అమరనాథరెడ్డి, రెడ్డిబాషా, క్రిష్ణప్ప, రమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పులిచెర్ల : కల్లూరులో..



రొంపిచెర్లలో



పెద్దపంజాణి: మండల పరిషత్ కార్యాలయంలో..

భరత్‌ను ఆశీర్వదించండి

కుప్పం: కుప్పం నియోజకవర్గంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో మమేకమవుతున్న ఎమ్మెల్సీ భరత్‌ను ఆశీర్వదించాలని ఆయన తల్లి పద్మమ్మ ప్రజలను కోరారు. మంగళవారం గుడుపల్లె మండలం గుత్తార్లపల్లెలో ఆమె పర్యటించారు. ప్రధానంగా మహిళలు మురుగు కాలువలు నిర్మించాలని, కాలనీ గృహాలు మంజూరు చేయించాలని ఆమెను కోరారు. భరత్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని అభ్యర్థించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గుత్తార్లపల్లెలో ప్రజలతో మాట్లాడుతున్న భరత్ తల్లి పద్మమ్మ

రెఫర్ కేసులపై దృష్టి

చిత్తూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష రెఫర్ కేసులపై దృష్టి సారించి వారికి ఆరోగ్యశ్రీ సేవలు అందేలా చూడాలని డీఎంహెచ్ఓ ప్రభావతిదేవి ఆదేశించారు.తన కార్యాలయంలో మంగళవారం ఆమె ఆరోగ్య సేవలపై సమీక్షించారు. విరివిగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. డీఐఓ రవిరాజు, జిల్లా క్షయ నివారణాధికారి వెంకట ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా?



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వి.కోట: 'మెనూ ప్రకారం మీకు భోజనం పెడుతున్నారా..? ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు బాగా అర్థమవుతున్నాయా..? మీకు ఎలాంటి ఇబ్బందులున్నా ధైర్యంగా చెప్పండి..' అని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఖాజీపేట జెడ్పీ హైస్కూల్ (ఉర్దూ) పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై వివిధ అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.

ఏకగ్రీవ ఎన్నిక



బాలు



ఉమాపతి

వి.కోట: మండల కురబ కులస్తుల సంఘం అధ్యక్షుడిగా మండలంలోని దొడ్డిపల్లెకు చెందిన బాలక్రిష్ణ (బాలు), ప్రధాన కార్యదర్శిగా ఉమాపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో మండల కురబ కులస్తుల సమావేశం నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

సీసీ రోడ్లకు భూమి పూజ



వి.కోట: మండలంలోని ముదరందొడ్డి పంచాయతీ సుద్దులకుప్పంలో సీసీరోడ్ల ఏర్పాటుకు మంగళవారం ఎంపీపీ యువరాజు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, మండలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఏళ్ల తరబడి మట్టి రోడ్లతో ఇబ్బందులు పడుతున్న ప్రజల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే వెంకటేగౌడ స్పందించారని, సుద్దుల కుప్పంలో రూ. 32 లక్షలతో సీసీ రోడ్లను వేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో బీసీసెల్ అధ్యక్షుడు భూపతి యాదవ్, కేవీ బాబు, ప్రసాద్, గృహసారథులు పాల్గొన్నారు.

గ్రామీణుల ఆరోగ్యానికి ప్రాధాన్యం



వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీపీ

పుంగనూరు: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యానికి వైద్యసిబ్బంది ప్రాధాన్యత ఇవ్వాలని, వర్షాల కారణంగా జ్వరాల బారిన పడుతున్న ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందివ్వాలని ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ముడిబాపనపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీఓ నారాయణతో కలసి ఆయన తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, మందుల పంపిణీ, వైద్యసేవల రికార్డులను పరిశీలించారు. మెడికల్‌ఆఫీసర్ డాక్టర్ సల్మా, డాక్టర్ సృజన తో కలిసి సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య సమస్యలపై సర్వే చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ కింద అవసరమైన ఆపరేషన్లు, చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని, అలాగే అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో సూపర్‌వైజర్లు మురళీధర్, హరినాథరెడ్డి, ఆనంద్, నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

1న సుబ్రమణ్యేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ

పుంగనూరు: పట్టణంలోని వాసవి అమ్మవారి ఆలయంలో శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన డిసెంబర్ 1న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం మంగళవారం విలేకరులకు తెలిపారు. పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొనాలని కోరారు. ప్రతిష్ఠాపన అనంతరం అన్నవితరణ చేయనున్నట్టు చెప్పారు.

పాము కాటుకు మహిళ మృతి



శారద (ఫైల్)

సదుం: పాముకాటుకు గురై మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం..రెడ్డివారిపల్లె పంచాయతీ పెడకంటివారిపల్లెకు చెందిన శారద(42) ఆదివారం తమ పొలంలో పాము కాటుకు గురైంది. ఆమెను హుటాహుటిన సదుం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేశారు. పరిస్థితి విషమించడంతో పీలేరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆమె మృతి చెందింది.